శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## అత్యంత భక్తి శ్రద్ధల నడుమ వేణుగోపాలస్వామి వారి ఏకాంతసేవ



**బుచ్చి మార్చి 10 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో శ్రీరుక్మిణి సత్యభామాసమేత వేణుగోపాలస్వామి వారి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏకాంతసేవ కార్యక్రమం కన్నులపండుగగా జరిగింది.స్వామి వారు పవళించి వుండగా రుక్మిణి మాత ఒక వైపు సత్యభామా మాతా మరోవైపు స్వామివారికి సేవచేస్తు ఉండే విధంగా యాజ్ఞీకులు ఆంజనేయశర్మ అత్యంత అద్భుతంగా అలంకరించారు.భక్తులు స్వామి వారిని చూసి పరవశించారు.ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా మల్లవరపు వెంకటేశ్వరరావు కుమార్తెలు ,మల్లవరపు నరసింహరావు వ్యవహారించారు.కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త పెనాక ప్రభాకర్‌రెడ్డి పర్యవేక్షించారు.

## రాజ్యసభసభ్యులు వేమిరెడ్డిని కలిసిన ప్రసన్న,పుట్టా



**బుచ్చి మార్చి 10 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానంలో మహాకుంభాబిషేకం అత్యంత వైభవంగా నిర్వహించుటకు ఉభయకర్తలైన రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ప్రశాంతిరెడ్డి దంపతులను కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు దంపతులు కలిసి మహాకుంభాభిషేకం విషయం చర్చించారు. అనంతరం వారికి శ్రీవార్ల తీర్ధ ప్రసాదాలు, శేషవస్త్రాలుఅందజేశారు. త్వరలో జరగనున్న మహాకుంబాభిషేకానికి ఉభయక ర్తలుగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి ,అలాగే హైదరాబాద్‌కు చెందిన కొల్లాన్ రాజారెడ్డి, పూజిత వ్యవహారించనున్నారు.

## పొదుపు గ్రూపులుఆర్ధికాభివృద్ధి సాధించే దిశగా ముందుకు సాగాలి




**కోవూరు, మార్చి10 ప్రభాతవార్త :** పొదుపు గ్రూపులు తాము చేస్తున్న పొదుపును పెంచుకోవడమే కాకుండా స్వయం ఉపాధి రంగాలపై అవగాహన చేసుకుని ఆర్ధికాభివృద్ధి సాధించే దిశగా ముందుకు సాగాలని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడులోని సుందరయ్య కళ్యాణ మండపంలో శుక్రవారం కోవూరు సంఘమిత్ర ఏరియా పరిధిలోని ఆరు మండలాలకు సంబంధించిన వీవోఏలు , సీసీలు , ఏపీఎంలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు గ్రూపులు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా పొదుపు గ్రూపులు తాము దాచుకున్న పొదుపు డబ్బులను అవసరమైన సమయంలో బ్యాంకు నుంచి తీసుకోవాలని పొదుపు గ్రూపులు దాచుకున్న పొదుపు నుంచి నిధులు డ్రా చేసుకునేందుకు బ్యాంకర్లు అంగీకరించకపోతే సంబంధిత ఏపీఎంలు, సీసీలు వెళ్లి బ్యాంకర్లతో మాట్లాడాలన్నారు. అప్పటికీ వీలు కాని పక్షంలో ఆ బ్యాంకు నుంచి తమ పొదుపు ఖాతాను వేరే బ్యాంకుకు మార్చుకుంటామని సంబంధిత పొదుపు గ్రూపులు చెపాపలిన ఉంటుందన్నారు. ప్రస్తుతం పొదుపు గ్రూపులకు 20 లక్షల వరకు బ్యాంకుల ద్వారా రుణాలు అందుతున్నాయన్నారు. ముఖ్యంగా పొదుపు గ్రూపులు అంతర్గత రుణాలు అవసరమైతే వేరే గ్రూపుకు కూడా ఈ గ్రూపు ద్వారా రుణాలు ఇచ్చే స్థాయికి ఎదగాలన్నారు. లాభాల బాటలో పయనిస్తున్న పొదుపు గ్రూపులు అందులో నుంచి 2వేల రూపాయలను సంబంధిత వీవోఏకు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ విధంగా పొదుపు గ్రూపులు తీర్మానం కూడా చేసుకోవాలన్నారు. ప్రధానంగా గ్రూపు యొక్క మూలాలు పటిష్టంగా ఉండాలన్నారు. బ్యాంకుల ద్వారా తీసుకునన రుణాలు సక్రమంగా గ్రూపులు సద్వినియోగం చేసుకుంటున్నారా అనే విషయాలు కూడా సంబంధిత వీవోఏలు పరిశీలించాల్సి న అవసరం ఉందన్నారు.

– ఆటో డెబిట్ సిస్టమ్ ఏప్రిల్ 1వ తేది నుంచి ఆటో డెబిట్ సిస్టమ్‌ను అమలు చేసేలా జిల్లాలోని పొదుపు గ్రూపులు చొరవ తీసుకోవాల్సి న అవసరం ఉందన్నారు. తమ సేవింగ్స్ ఖాతా నుంచి రుణం తీసుకున్న బ్యాంక్ ఖాతాకు నిర్దేశించిన తేదిలో ఈ సిస్టమ్ ద్వారా జమ అవుతుందన్నారు. దీని వలన పారదర్శకతతో పాటు బ్యాంకర్లు కూడా ఇబ్బంది పడాల్సి న పరిస్థితి ఉండదన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డీపీఎం రాజు, స్త్రీనిది ఏజీఎం ప్రసాద్, బ్యాంక్ లింకేజీ ఏపీఎం చంద్రశేఖర్, ఉన్నతి ఏపీఎం రేష్మ, కోవూరు ఏరియా కోఆర్డినేటర్ లలితలు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో కోవూరు సంఘమిత్ర ఏరియా పరిధిలోని సంగం, బుచ్చి, కోవూరు, కొడవలూరు, విడవలూరు, అల్లూరు మండలాలకు సంబంధించిన ఏపీఎంలు, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సు డ్రైవర్ కమ్ కండక్టర్ క్యాష్ బ్యాగ్ చోరీ

**కావలి, మార్చి 10 ప్రభాతవార్త** నెల్లూరు ఆర్టీసి బస్సు డ్రైవర్ కమ్ కండక్టర్ యామల పెంచలయ్య క్యాష్ బ్యాగ్‌ను గుర్తు తెలియని ప్రయాణికుడు దొంగిలించడంతో శుక్రవారం కావలి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. 25 వేల 890 రూపాయలు వున్న క్యాష్ బ్యాగ్‌ను ప్రయాణికుడైన దుండగుడు చాకచక్యంగా పట్టుకెళ్లడంతో డ్రైవర్ ఖంగుతిన్నాడు. వివరాలు ఇలావున్నాయి. నెల్లూరు నుంచి విజయవాడకు వెళ్లిన ఆర్టీసి బస్సు తిరుగు ప్రయాణంలో ఒంగోలులో ఒక వ్యక్తి బస్సు ఎక్కి ఉలవపాడుకు టికెట్ ఇవ్వమని అడిగాడు. ఈ బస్సు డ్రైవర్ కమ్ కండక్టర్ పెంచలయ్య ఉలవపాడులో ఆగదని కావలి టికెట్ తీసుకోవాలని చెప్పాడు. దీంతో ఆ వ్యక్తి కావలి టికెట్ తీసుకొని శుక్రవారం ఉదయం కావలి ఉత్తర శివార్లలోని పంతులు పెట్రోల్ బంకు వద్ద బస్సు దిగుతూ డ్రైవర్ పక్కన వున్న క్యాష్ బ్యాగ్ చోరీ చేశాడు. తెలుసుకున్న డ్రైవర్ కేకలు వేయడం ప్రయాణికులు అలెర్ట్ అయినా చోరీ చేసిన వ్యక్తి పరారయ్యాడు. కావలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బుల్లెట్ వాహనదారులపై ట్రాఫిక్ పోలీసులు చర్యలు



**నెల్లూరు క్రైమ్,మార్చి10,ప్రభాతవార్త** నెల్లూరు నగరంలో మితిమీరిన శబ్దాలతో అతివేగంగా ద్విచ క్ర వాహనాలు నడుపుతున్న వారిపై పోలీసులు చర్యలు ప్రారంభించారు.శుక్రవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వ హిం చారు. బుల్లెట్ బండ్లను అతివేగంతో శబ్దాలతో రోడ్లపైవెళ్తున్న వారిని పోలీసులు పట్టుకున్నారు.అలాగే మద్యం తాగి నడుపుతున్న వారిపట్ల కూడా నిఘా ఉంచారు.పలువురు ద్విచక్ర వాహనదారుల వద్ద శబ్దకాలుష్యాన్ని ఇచ్చే పొగగొట్టాలను తొలగించారు.వాటిని స్వాదీనపరుచుకున్నారు.ఈ కార్యక్రమంలో సబ్‌ఇన్స్పెక్టర్ చంద్రమౌళి,పలువురు పోలీసులు పాల్గొన్నారు.పలువురిపై కేసు నమోదుచేసినట్లు చంద్రమౌళి తెలిపారు.ట్రాఫిక్ డిఎస్పీ సుభానీభాషా ఆదేశాలమేరకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మని వెల్లడించారు.

## ఏసిబి ఎస్పీ సుప్రజను మర్యాదపూర్వకంగా కలిసిన ఓగిరాల



**కావలి రూరల్, మార్చి 10 ప్రభాతవార్త** ఏసిబి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సుప్రజ అత్త స్వగ్రామమైన కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం పంచాయతీ నడంపల్లి గ్రామానికి విచ్చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం కావలి ఎయంసి డైరెక్టర్ ఓగిరాల సుధాకార్ ఆమెను మర్యాదపూర్వకంగా కలి శారు. ఆమె ఇటీవలి ఏసిబి అడిషనల్ సూపరింటెండెంట్ పోలీస్ నుండి సూపరిం టెండెంట్ పోలీస్‌గా పదోన్నతి పొందిన సం దర్భంగా అభినందనలు తెలియజేశారు. అక్కడే వున్న కావలి డిఎస్పీ వెంకటరమణను కూడా కలిసి పలు విషయాలపై చర్చించారు.

# భారతీయ సంస్కృతి,సాంప్రదాయలపై అవగాహన కల్పించాలి

**వెంకటాచలం, మార్చి10ప్రభాతవార్త** సమాజంలో పెరుగుతున్న పాశ్యాత పోకడలకు దూరంగా, భారతీయ సంస్కృతి, సంప్రాదాయాలు,ఆహారపు అలవాట్లనుపెంపోందించేలా ప్రసార మద్యాల ద్వారా ప్రజలకు అవగాహన పెంచాలని భారత మాజీ ఉపరాష్టపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు కోరారు. శుక్రవారం ఉదయం వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్ ఆవరణలో స్వర్ణభారత్ ట్రస్ట్,మెడికవర్ ఆసుపత్రి వారు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిభిరాన్ని మాజీ ఉపరాష్టపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య శిభిరం ప్రారంబించి మాట్లాడారు. ఆధునిక సమాజంలో మారిన ఆహారపుఅలవాట్లు, జీవన శైలిలో వచ్చిన మార్పులతో అనేక ఆరోగ్య సమస్యలు సంభవిస్తున్నట్లు చెప్పారు. ప్రధానంగా 40 శాతం మందిక్యాన్సర్ లకణాలతో భాదపడుతున్నట్లు,వైద్యులు చెపుతుండటం భాదాకరమన్నారు. ప్రతి ఒక్కరు మన దేశ పురాతనమైన అలవాట్లను ప్రాధాన్యత ఇస్తూ రాగు లు, సజ్జలు,కొర్రలు,సామెలు, ఇతర చిరుధాన్యలను ఎక్కువగా వనియోగించి వ్యాధులకుదూరంగా వుండాలన్నారు. ప్రతి రోజు తప్పని సరిగా వ్యాయామం చేయాలని వెంకయ్య నాయుడు సూచించారు. తాజా కూరగాయలు,ఉడికించిన ఆహారాన్ని తీసుకోవాలని, ప్రతి రోజు నడవడం, సైకిల్ తోక్కడం,యోగా వంటి వ్యాయామాలను జీవితంలో ఒకభాగం చేసు కోవాలన్నారు. సెల్‌పోన్‌ను ఆధికంగా ఉపయోగించడం ద్వారా అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నా యని, దానినిఒక సాధనంగా మాత్రమే వినియోగించాలన్నారు. ప్రతి ఒక్కరు ఆధునిక జీవితానికి కాస్తా దూరంగా వుండి కుటుంభసభ్యులతోగడపడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.ఈ విధ మైన కధనాలకు సామాజిక మాధ్యమాలలో కధనాలు ప్రచురించాలని కోరారు. ప్రభుత్వాలు కూడా విద్య,వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వలని కోరారు. అనంతరం రోగులకు వైద్యపరిక్షలను నిర్వహించి మందులు ఆంజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభసబ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మెడికవర్ హస్పిటల్ క్లస్టర్,సెంట్రల్ హెడ్స్ ఉమామహేశ్వర రెడ్డి, గణేష్ వైద్యులు దీక్షంతీ నారాయణ్, మాధవ దేశాయ్, ముత్తు తదితరులున్నారు.




# ఎన్నికల సంఘం ఆదేశాలను తప్పకుండా పాటించాలి

**నెల్లూరు అర్బన్,మార్చి10,ప్రభాతవార్త** జిల్లాలో ఈ నెల 13తేదీన జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్నికల సంఘం నిబంధనలను అందరూ పాటించాలని జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు తెలిపారు. శుక్రవారం ఆయన ఎన్నికల నియమాలను గురించి ఒక ప్రకటనవిడుదల చేశారు.రాజకీయపార్టీలు,పోటీలో ఉన్న అభ్యర్ధులు వారికోసం పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఏజెంట్లు తప్పని సరిగా నిబంధనలు పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ఎవరు అతిక్రమించినా ఎన్నికల సంఘం చర్యలుతీసుకుంటుందని తెలిపారు.13న ఉదయం నుండి పోలింగ్ సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తామన్నారు.అయితే 11వ తేదీ సాయంత్రం 4గంటల వరకు మాత్రమే ఎన్నికల ప్రచారం నిర్వహించాలని ఆ తదుపరి ముగించాల్సి ఉంటుందని చెప్పారు.

తదుపరి నిబంధనల ప్రకారం ప్రచారం చేయరాదన్నారు.ఎవరైనా అభ్యంతరకర మైన పోస్టులు గ్రూపుల్లో పెట్టినా లేదా ఓటర్లను ప్రభావితం చేయబోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇందుకోసం ప్రత్యేక అధికార బృందం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.రాజకీయ ప్రసంగాలు ఎస్ఎమ్ఎస్ సేవల ద్వారా నిషేదించినట్లు కలెక్టర్ ప్రకటించారు.రిటర్నింగ్ అధికా రులు,ప్రత్యేక పరిశీలకులు,ఎంసిసి బృందాలు,పోలీసులు,పోలింగ్‌ను పర్య వేక్షిస్తారని కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు.11తేదీ సాయంత్రం 4 గంటలలోగా ప్రచారం ముగుస్తుందని ఆ తదుపరి ఎక్కడా రాజకీయ పార్టీలు,అభ్యర్ధులు ప్రసంగాలు,పర్యటనలు చేయరాదన్నారు.



## కేంద్ర కారాగారంలో న్యాయవిజ్ఞాన సదస్సు

**నెల్లూరు క్రైమ్,మార్చి10,ప్రభాతవార్త** నెల్లూరు కేంద్ర కారాగారంలో శుక్రవారం న్యాయవిజ్ఞా న సదస్సు నిర్వహించారు.జిల్లా న్యాయసేవా అధికార సంస్థచైర్మన్ డాక్టర్ సి.యామిని ఆదేశాల మేరకు సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి ఎం.శ్రీ నివాస్‌నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జడ్జి ఎం.శ్రీనివాసులు నాయక్ మాట్లాడుతూ కారాగారంలో ఉన్నముద్దాయిల సమస్యలను తెలుసుకున్నారు.వారి బంధువులు కలవడానికి వచ్చిన వారితో సరిగా అనుమతి ఇస్తున్నారా లేదా అంశంపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్దాయిలు తెలిసి,తెలియక తప్పులుచేశారని శిక్ష అనుభవించి బయటకు వెళ్లిన తర్వాత ప్రశాంతంగా జీవించాలని కోరారు.భార్యా బిడ్డలతో కుటుంబంసంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.వారికి అవసరమైతే ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామనిచెప్పారు.మహిళా కారాగారాన్ని కూడా ఆయన పరిశీలించారు.మహిళా ముద్దాయిలతో మాట్లాడారు.ఆయన వెంటజైలు అడిషనల్ సూపర్నెంట్ ఎం.మహేష్‌బాబు,జైలర్ వి.రమేష్,న్యాయవాది ఎ.దొరస్వామి పాల్గొన్నారు.



# వైసీపీ ఓటమే లక్ష్యంగా పనిచేయాలి



**నెల్లూరు మార్చి 10, ప్రభాతవార్త-వైద్యం** తూర్పు రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయుల జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పరస్పర సహకారంతో టీడీపీ, పీడీఎఫ్ నేతలు కలిసి పనిచేసి వెఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్ధుల డిపాజిట్లు గల్లంతు అయ్యేలా చేయాలని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి. చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు.

శుక్రవారం రూరల్ నియోజకవర్గంలోని అల్లీపురంలో ఉన్న సోమి రెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి నివాసంలో టీడీపీ, పీడీఎఫ్ నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి, అబ్దుల్‌అజీజ్, పీడీఎఫ్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్ధి పొక్కిరెడ్డి.బాబురెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం.రమేష్, మాదాల.వెంక టేశ్వర్లు, మోహన్‌రావు, చంద్ర.రాజగోపాల్‌లు మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండో ప్రాధాన్యత ఓటు విషయంలో పరస్పరం సహకరించుకోవాలని వారు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో వైసీపీ అరాచకాలు పెచ్చు మీరుతున్న తరుణంలో ఈ ఎన్నికల ద్వారా అవినీతి, అక్రమా లకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఒకరికి ఒకరు సహకరించుకుని టీడీపీ గెలుపుకు నాంది పలకా లన్నారు. ఎవరి అభ్యర్ధులకు వారు మొదటి ప్రాధా న్యత ఓటును వేసుకుని, రెండో ప్రాధాన్యత ఓటును మాత్రం ఒకరికి ఒకరు వేసుకోవాలని ఇరుపార్టీల నేతలు మధ్య ఒప్పందం చేసుకున్నారు.

టీచర్స్ స్థానానికి సంబంధించి ఉపాధ్యాయుల జీవితాల, జీతాలతో వైసీపీ ప్రభుత్వం ఆటలాడుతోందన్నారు. ఆ పార్టీ ఓటమే లక్ష్యంగా పనిచేయాలని ఇరుపక్షాల నేతలు నిర్ణయం తీసుకున్నారు.

# ఎన్నికలు సజావుగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి



**నెల్లూరు అర్బన్,మార్చి10,ప్రభాతవార్త** జిల్లాలో శాసనమండలి ఎన్నికలను సజావుగా నిర్వహించేలా ఆవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్, ఎన్నికల అధికారి కెవిఎన్ చక్రధర్‌బాబు విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తిక్కనప్రాంగణంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల13న శాసనమండలి ఎన్నికలు జరుగు తాయన్నారు.పట్టుభధ్రు లు,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలియజేశారు.

రెవెన్యూ,పోలీస్,ఇతర శాఖలసమన్వయంతో కేంద్రం ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రవర్తన నియమావలిని పటిష్టంగా అమలు చేస్తున్నామని చెప్పారు.ఇందుకోసం ప్రతి మండలంలో ఎంసిసి,ఎఫ్ఎస్‌టి బృందాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.ఎన్నికల సిబ్బంది నిర్వహణకు అవసరమైన ప్రక్రియ పూర్తిచేయడంతో పాటు పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు కూడా ఈ పాటికే పూర్తిచేసినట్లు విలేకర్లకు వెల్లడించారు.జిల్లా వ్యాప్తంగా 1లక్షా7,635మంది ఓటర్లు ఉండగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 8,165మంది ఓటర్లు ఉన్నారని ఆయన వివరించారు.జిల్లాలోని 4రెవెన్యూ డివిజన్ పరిధిలో అన్ని పోలింగ్ కేంద్రాల్లోపటిష్టంగా ఏర్పాటు చేశామన్నారు. ఓటర్ రోల్ కాపీలను రాజకీయ పార్టీలకు,అభ్యర్ధులకు అందజేయడం జరిగిందన్నారు.జిల్లాలో ఈ ఎన్నికల కోసం 169పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.ఇందులో పట్టుభధ్రుల పోలింగ్ కేంద్రాలు 129,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కేంద్రాలు 40ఉన్నాయన్నారు.గత ఎన్నికల సంఘటనలు దృష్ట్యా 95పోలింగ్ కేంద్రాలు క్రిటికల్‌గా గుర్తించామన్నారు.పోలింగ్ సిబ్బంది విధులు నిర్వహించడానికి అవసరమైన మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేశామని చెప్పారు.అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించడంతోపాటు సూక్ష్మ పరిశీలకులను కూడా నియమించామన్నారు.ప్రతి చోట్లా వీడియో తీస్తామని చెప్పారు.ఈ ఎన్నికల కు 284 పెద్ద బ్యాలెట్ బ్యాక్స్‌లు,88చిన్న బ్యాలెట్ బాక్స్‌లు వినియోగిస్తున్నట్లు చెప్పారు.

4డివిజన్లో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశామని అక్కడి నుండి పోలింగ్ అనంతరం బ్యాలెట్ బ్యాక్స్‌లను చిత్తూరుకు పంపడం జరుగుతుందన్నారు.350మంది పోలీస్ సిబ్బందిని,1729మంది పోలింగ్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు ఆయనతెలియజేశారు.ఓటు వేయడానికి వచ్చిన వారు ఎన్నికల సంఘం సూచించిన 12రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనాఒకటి తీసుకురావాల్సి ఉంటుందని తెలియజేశారు.అలాగే జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా 12,13తేదీల్లో స్థానిక సెలవు దినంగా ప్రకటించామన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాద్,ఏఎస్పీలు హిమవతి,శ్రీనివాసరావు,రెవెన్యూ అధికారి వెంకట

## ఓటర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలి

**నెల్లూరు అర్బన్,మార్చి10,ప్రభాతవార్త** ఎమ్మెల్సీ ఎన్నికల విధానంపై ఓటర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు అన్ని రాజకీయపార్టీలు తమ వంతు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాద్ విజ్ఞప్తి చేశారు.

శుక్రవారం ఆయన కార్యాల యంలోఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఓటింగ్ విధా నంపై ఓటర్లకు అవగాహన కల్పించాల్సి న బాధ్యత రాజకీయ పార్టీల ప్రతినిధులపై కూడా ఉందన్నారు .అలాగే ఎన్నికల ప్రక్రియకు సంబంధించి బ్యాలెట్ బ్యాక్స్‌లు,ఎన్నికల సామాగ్రి తరలింపు, భద్రతా మొదలైన అంశాలపై చేపట్టిన చర్యలను పా ర్టీల ప్రతినిధులకు జెసి వివరించారు.ఈసమా వేశంలో వివిధరాజకీయ పార్టీల సభ్యులు అడిగిన సందే హాలను జెసి నివృత్తి చేశారు.డిఆర్‌వో వెంకట నారాయణమ్మ, వైయస్సార్‌సిపి,బిజెపి,టిడిపి ప్రతి నిధులు మురళీమో హన్,కాశేశ్వరరావు,చేజర్ల వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి మంగళవారం ఉచిత వైద్యం సద్వినియోగం చేసుకోండి



**బుచ్చి మార్చి 10 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాలెం లోని సన్‌షైన్ తల్లిపిల్లల వైద్యశాలలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించడం జరుగుతుందని గైని కాలజిస్టు డాక్టర్ స్రవంతిరెడ్డి తెలిపారు. గర్భిణిలు, బాలింతలు, గర్భకోశవ్యాధులపట్ల సమస్యలు ఉన్న వారు ప్రతి మంగళవారం సన్‌షైన్ తల్లిపిల్లల వైద్యశాలలో ఉచితంగా చూడడం జరుగుతుందని ఆమె తెలిపారు. బుచ్చిరెడ్డిపాలెం నగరపాలక పంచాయితీ ,చుట్టుపక్కల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## పలు కార్యాలయాల్లో ఎమ్మెల్సీ ఓటర్లను కలిసిన టిడిపి మాలేపాటి

**కావలి, మార్చి 10 ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు టిడిపి నేతలతో శుక్రవారం పలు కార్యాలయాలకు వెళ్లి ఎమ్మెల్సీ ఓట్లను అభ్యర్ధించారు. పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం, బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్, క్రిస్టియన్ పేటలోని పలు వ్యాపార సంస్థలు, కావలి ప్రభుత్వ వైద్యశాల, కావలి ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచి, తదితర కార్యాలయాల్లో మాలేపాటి విస్తృతంగా వెళ్లి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఓటర్లను ఆకర్షించారు. తూర్పురాయలసీమ పట్టభద్రుల శాసనమండలి అభ్యర్ధి కంచర్ల శ్రీకాంత్, ఉపాధ్యాయ అభ్యర్ధి ఎల్.సి.రమణారెడ్డిలకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో ఆయన మాట్లాడారు. జగన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం దివాలా తీయడంతో పాటు అంధకారంలోకి వెళ్లిందన్నారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుతోనే రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలని కోరారు. ఈ ఎన్నికలలో టిడిపి అభ్యర్ధులకు ఓట్లు వేసి జగన్‌రెడ్డి పాలనకు బుద్ధిచెప్పాలన్నారు. వైసిపి ప్రలోబాలకు విద్యావంతులు లొంగరని టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు ఖాయమని మాలేపాటి తెలిపారు. ఆయన వెంట టిడిపి నేతలు పాల్గొని ప్రచారం చేశారు.

# చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న విద్యావంతులు



**కావలి, మార్చి 10 ప్రభాతవార్త:** కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో న్యాయవాదులు, నిరుద్యోగ యువత, ఎన్జీవో సంఘ నేతలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్రాభివృద్ధికి చేపట్టాల్సిన కార్యాచరణపై చంద్రబాబునాయుడు తగు సూచనలు అందజేశారు. ఈ కాన్ఫరెన్స్‌లో టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎజిపి పోట్లూరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై అధికారులను ప్రశ్నించిన ప్రజాప్రతినిధులు



**గుడ్లూరు, మార్చి10, ప్రభాతవార్త:** గుడ్లూరు ఎంపిడివో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా పలుసమస్యలను ఎంపిపి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధికారులకు విన్నవించారు. మండలంలో పలు సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దారకానిపాడు ఎంపిటిసి సభ్యుడు ప్రభాకర్ తమ గ్రామంలో ఎస్సీ కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనం ఖాళీగా ఉందని అక్కడఅంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయవచ్చునని చెప్పారు. అయితే అధికారులు ప్రైవేటు ఇళ్లలో కేంద్రాన్ని ఏర్పాటుచేయడం, ప్రతి నెలా మార్పు చేయడం దేనికని ప్రశ్నించారు. కందుకూరు నుండి దారకానిపాడు మీదుగా వెళ్తున్నపెద్దపవని బస్సు సర్వీసులు తగ్గించడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఆర్టీసి అధికారులను ఎంపిటిసిసభ్యుడు ప్రశ్నించారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆర్టీసి బృందాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పులి రమేష్, ఎంపిడివో, పలువురు అధికారులు హాజరైయ్యారు.

# నామమాత్రంగా మండల సమావేశం

**చేజర్ల, మార్చి10ప్రభాతవార్త:** చేజర్ల ఎంపిపి బాలిరెడ్డి రమాదేవి అధ్యక్షతన శుక్రవారం జరిగిన మండల సమావేశం నామమాత్రంగా జరిగింది. అజెండాలోని అంశాలపై పూర్తిస్థాయిలోచర్చించలేదు. సాధారణంగా మండల సమావేశంలో అన్నిశాఖల అధికారులు హాజరై ఆయా శాఖల్లో గత సమావేశంలో తీర్మానించిన అంశాలు, వాటిని ఏమాత్రం సాధించాము, రానున్న మండల సమావేశంలో ఎలాంటి కార్యక్రమాలు చేపడతామన్న వియమై చర్చిస్తారు. కానీ ఇక్కడ మాత్రం ఆదిశగా చర్చలు సాగలేదు. మండల స్తాయిలో జరగాల్సిన ఏఏబి సమావేశం కూడా సక్రమంగా జరగలేదు. తూతూమంత్రంగా వచ్చామా వెళ్ళామా అన్నరీతిలో సమావేశం ముగించి మమ అన్పించారు.

# కేశవచౌదరి అక్రమ నిర్భంధం అన్యాయం

**చేజర్ల, మార్చి10ప్రభాతవార్త:** చేజర్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు, ప్రముఖదాత వేలూరు కేశవచౌదరిని అక్రమంగా పోలీసులు నిర్బంధించడం అన్యాయమనినాగులవెల్లటూరు సర్పంచ్ ఎస్‌కె.మస్తాన్ పేర్కొన్నారు. తమ పార్టీ అధికారంలోలేకున్నా గ్రామాభివృద్ధి కోసం ఆయన స్వంత నిధులు వెచ్చించి పంచాయతీలో అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతుండడం, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం జరుగుతుందన్నారు. అలాంటి నేతను ఎలాంటి అరెస్ట్ వారెంట్లు లేకుండా పోలీసులు తీసుకెళ్ళి అక్రమంగా నిర్బంధించడం సమంజసం కాదన్నారు. అరెస్ట్‌లకు భయపడి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నుండి దూరం చేయాలనుకోవడం సబబుకాదన్నారు. ఇలాంటి బెదిరింపులకు తాము భయపడబోమని , అక్రమ నిర్బంధం నుండి వెంటనే ఆయనను విడుదల చేయాలని, లేనిపక్షంలో తాము పెద్ద ఎత్తున ఆందోళనాకార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# పంటల ఉత్పత్తి సేకరణ నిర్మాణ కేంద్రాన్ని పరిశీలించిన అధికారబృందం

**సైదాపురం, మార్చి10, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సైదాపురంలో రైతులు పండించిన ఉత్పత్తులను, నిలువ చేసేందుకు ఏర్పాటు చేస్తున్న భవన నిర్మాణాలను శుక్రవారం జిల్లా ఉద్యానశాఖ అధికారి ఎం.వి సుబ్బారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను కోత దగ్గర నుండి సరుకు అమ్ముకునే వరకు మార్కెట్‌లో నష్టపోకుండా ఈ కేంద్రాలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. అందులో కోల్డ్ స్టోరేజ్‌ను కూడా నిర్మిస్తున్నామన్నారు. రైతులు పండించిన పంటను సేకరించి ఈ కేంద్రాల్లో నిల్వ ఉంచుకుని విక్రయించు కోవచ్చునని తెలిపారు. గిట్టుబాటు ధరలువచ్చే వరకు ఆ ఉత్పత్తులను నిర్మాణ కేంద్రాల్లో దాచుకో వచ్చునని ఆయన వెల్లడించారు. ఈ సేకరణ కేంద్రాలనురైతులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట జడ్పిటిసి సభ్యుడు చిత్తలూరి పోలయ్య ,మండల ఉద్యానవనశాఖాధికారి ఆనంద్, ఏపిఎం రాధమ్మ తదితరులు ఉన్నారు.



# నులిపురుగుల నిర్మూలనకై మందుల పంపిణీ

**సైదాపురం, మార్చి10, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సైదాపురంలోని సమైఖ్య కార్యాలయంలో నులిపురుగుల మందులు పంపిణీ చేశారు. ఇన్‌చార్జిఎంపిడివో పురుషోత్తం శివకుమార్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు ఉపాధ్యాయులకు శుక్రవారంఏర్పాటు చేసిన సమావేశంలో ఈ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పురుషోత్తం శివకుమార్ మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీన నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని ప్రాంతాల్లో ఈ మందులను పంపిణీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. 0నుండి 2సంవత్సరాల వయస్సు పిల్లలకు సగం ట్యాబ్లెట్2సంవత్సరాల పైబడి



19సంవత్సల ఉన్న పిల్లలకు ఒక్క ట్యాబ్లెట్ అందిస్తామని ఇన్‌చార్జి ఎంపిడివో చెప్పారు. ఈట్యాబ్లెట్ మింగిన తర్వాత ఎటువంటి ఇబ్బందులు ఎదురైన వైద్యసహాయం కోసం వెంటనే వైద్యులు, ఏఎన్ఎంలు అందుబాటులో ఉంటారని వారి సూచనలు పాటించాల్సి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిజనార్ధన్, విద్యాశాఖ అధికారి దయాకర్, ఆరోగ్యకేంద్రం సూపర్నెంట్ ఎా న్ ం ం ా వ ు , ఐ సి డి ఎ స్ నూ ప ర్ వై జ ర్లు, ఏ ఎ న్ ఎం లు, అంగ న్ వా డీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు విద్య సావిత్రిబాయితోనే ఆరంభం

**నెల్లూరు టౌన్ మార్చి 10, ప్రభాతవార్త:** మహిళలు విద్యలో రాణిస్తేనే వారి కుటుంబమే కాక, దేశం కూడా అభివృద్ధి చెందుతుందనే ఆలోచనతో సావిత్రిభాయిపూలే వారికి విద్య నందించేందుకు శ్రీకారం చుట్టారని నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ళూరు.రాము వివరించారు. బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సావిత్రిభాయి పూలే వర్ధంతి సందర్భంగా, శుక్రవారం నగరంలోని మినిబైపాస్‌రోడ్డులో ఉన్న మహాత్మజ్యోతిరావుపూలే, సావిత్రిభాయిపూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాము మాట్లాడుతూ సావిత్రిభాయి చేసిన పోరాటాల వల్లే దేశంలో ఎంతోమంది మహిళలు ఉపాధ్యాయులుగా ఉన్నారన్నారు. అలాగే అన్ని రంగాల్లో కూడా తమదైన శైలిలో పురుషులకు ధీటుగా ముందుకు సాగుతున్నారంటే ఆమె చేసిన కృషేనని సావిత్రిభాయిని కొనియాడారు. ప్రతి మహిళ ఆమె అడుగుజాడల్లో నడుస్తూ , ఆమె ఆశయాలను నెరవేర్చే దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కిన్నెర.మాల కొండయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పొదిలి.మదన్, యువజన విభాగం కొనుగోలు.క్రాంతికుమార్, విజయ్‌సూర్య, సుమన్, నవీన్, తరుణ్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# గొర్రెల మందని ఢీకొట్టిన లారీ...18 గొర్రెలు మృతి

**కొండాపురం, మార్చి 10 ప్రభాతవార్త:** గొర్రెల మందని లారీ ఢీకొనడంతో 18 గొర్రెలు మృతి చెందిన సంఘటన మండలంలోని నేకునాంపేట ఎస్సీ కాలనీ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. కొండాపురం ఎస్సై షేక్ ఖాజావలి కథనం మేరకు వివరాలు ఇలావున్నాయి. నేకునాంపేట ఎస్సీ కాలనీకి చెందిన నల్లగంగు రాజారావు అనే వ్యక్తి తనకున్న 40 గొర్రెలను మేత కోసం నేకునాంపేట నుండి పంట పొలాల్లోకి తీసుకెళ్తున్నాడు. ఈ క్రమంలో కొండాపురం నుండి నేకునాంపేట వైపు వస్తున్న లారీ ఒక్కసారిగా మేకల మందపై దూసుకెళ్లడంతో 18 గొర్రెలు అక్కడిక్కడే మృతి చెందాయి. మరో ఐదు గొర్రెలకు కాళ్లు విరిగిపోయాయి. విషయం తెలుసుకున్న కొండాపురం ఎస్సై సంఘటన స్థలానికి చేరుకునే సరికి డ్రైవర్, మిషన్ యజమాని పరారయ్యారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



# మహిళా చైతన్యమూర్తి సావిత్రిబాయి పూలే

**కావలి, మార్చి 10 ప్రభాతవార్త:** సామాజిక ఉద్యమకారిణి, మహిళా చైతన్యమూర్తి, తొలి మహిళా ఉపాధ్యాయరాలు సావిత్రిబాయి ఫూలే అందరికి ఆదర్శమని డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు ఐసిడిఎస్ కార్యాలయ ప్రాంగణంలో రామ్‌సెంటర్, ఐసిడిఎస్ ప్రాజెక్టు సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రిబాయి వర్ధంతి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మనోహర్‌రెడ్డి మాట్లాడారు. మహారాష్ట్రలో జన్మించిన జ్యోతిరావుఫూలేని స్ఫూర్తిగా తీసుకొని ఆయన చొరవతో విద్యాబుద్ధులు నేర్చుకొని మొదటిగా బాలికలకు పాఠశాల ఏర్పాటు చేసి విద్యావ్యాప్తికి ఎంతగానో పాటుపడ్డారన్నారు. సావిత్రిబాయి ఫూలే జీవితం మహిళా లోకానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సుభాషిణి, కోటేశ్వరి, కృపమ్మ, సుహాసిని, సుప్రజ, విజయ, సామాజిక కార్యకర్త యం.మాలకొండారెడ్డి,



గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాల వార్డెన్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## కచ్చేరిమిట్ట వెంకటేశ్వరస్వామి ఆలయంలో భారీ అన్నదానం

**కావలి, మార్చి 10 ప్రభాతవార్త:** కావలి పట్టణ కచ్చేరిమిట్ట బాలాజీ వీధిలో వేంచేసి వున్న శ్రీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం ఆలయ ప్రాంగణంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహకులు తిరివీధి ప్రసాద్, తిరివీధి వీరబ్రహ్మయ్యల ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆలయంలో ఉదయం స్నపన హోమం, సాయంత్రం శ్రీవారి ఏకాంత సేవ కార్యక్రమాలు జరిగాయి. శనివారం సాయంత్రం 7 గంటలకు స్వామి వారికి పుష్పయాగం జరుగుతుందని భక్తులు పాల్గొనాలని తిరివీధి ప్రసాద్ తెలిపారు.



# ఆపదలో ఉన్నవిద్యార్థినికి పాఠశాల సాయం

**చేజర్ల, మార్చి10ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధ పడుతూ ఆపదలో ఓ విద్యార్థిని ఆమె చదువుతున్న చేజర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు తమవంతుగా ఆర్థికసాయమందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈపాఠశాలకు చెందిన షేక్ సుహానా అనే 6వతరగతి విద్యార్థిని ఇటీవల అనారోగ్యంతో బాదపడుతూ చెన్నైలో వైద్యపరిక్షలు చేయించగా కిడ్నిలు దెబ్బతిన్నాయని స్పష్టమైంది. చికిత్సకు దాదాపు 26లక్షల రూపాయలు వ్యయం అవుతుందని అక్కడి వైద్యులు తెలిపారు. నిరుపేదలైన ఆ విద్యార్థిని తల్లిదండ్రులకు తగిన ఆర్థిక స్థోమత లేక తమకున్న కొద్దిపాటి పొలం అమ్మగా 16లక్షల రూపాయలు వచ్చింది. దాంతో మిగతా మొత్తంకోసం ఆపన్నహస్తం కోసం ఎదురుచూడసాగారు. ఈపరిస్థితిని గమనించిన పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు స్పందించి తాము దాచుకున్న డబ్బులతోపాటు దాతలనుండి విరాళాలు సేకరించి 80వేల రూపాయలను శుక్రవారం ఆ విద్యార్థిని తల్లిదండ్రులకు అందజేశారు. విద్యార్థులందరితోనూ కలిసిమెలసి ఆడుకుంటుండిన సుహానా త్వరితగతిన కోలుకొని పాఠశాలకు రావాలని విద్యార్థులు ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని పులుసు హైమావతి ఆధ్వర్యంలో ఈవిరాళాన్ని ఆవిద్యార్థిని తల్లిదండ్రులకు అందజేశారు. దాతలు సహకరించి సుహానా కుటుంబాన్ని ఆదుకోవాలని ఆపాఠశాల విద్యార్థులు కోరుతున్నారు.

## నేడు విద్యుత్‌కి అంతరాయం

**సీతారామపురం మార్చి 10 ప్రభాతవార్త** : సీతారామపురం సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంటవరకు విదు య్త్ కోత విధించడం జరుగుతుందని ఏఇ శ్రీహరి తెలిపారు. మండలంలో విద్యుత్‌లైన్లు మరమ్మత్తులుచేయుటకు, అడ్డంగా ఉన్న చెట్లు తొలగించుటకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో విస్తృత ప్రచారం

**బిట్రగుంట, మార్చి 10 ప్రభాతవార్త:** బోగోలు మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి చివరి రోజైన శుక్రవారం వైసిపి నేతలు వేర్వేరు ప్రాంతాలలో వైసిపి అభ్యర్దుల గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఎంపిపి మేకల సుజాత, మండల వైసిపి యువత అధ్యక్షులు మేకల శ్రీనివాసుల, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, మండల పార్టీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

**మర్రిపాడు, మార్చి10ప్రభాతవార్త:** మర్రిపాడు మండల పరిధిలోని నందవరం మోడల్ స్కూల్, మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం లలో వైసిపి బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థులైన పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని వైసిపి నాయకులు ప్రచారం నిర్వహించారు. మొదటగా మోడల్ స్కూల్‌ఉపాధ్యాయులకు కరపత్రాలను పంచిపెట్టారు. అనంతరం కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలో కరపత్రాలను పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, జెసిఎస్ సచివాలయ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి, కన్వీనర్ బొర్రా వెంకటసుబ్బారెడ్డి, శ్రీనివాస్, ముట్టుకుందు లక్ష్మీరెడ్డి, నందవరం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పి.శ్రీనివాసులు, కస్తూరిభాగాంధీ బాలిక ల విద్యాలయం ప్రిన్సిపల్ సి.హెచ్.లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు ,అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సాంకేతిక పద్దతులపై అవగాహన పెంచుకోవాలి



**కోవూరు, మార్చి10 ప్రభాతవార్త :** వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక పద్దతులపై రైతులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న రైతుభరోసా కేంద్రంలో శుక్రవారం మండలస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 50 శాతం రైతు వాటా చెల్లించేందుకు మార్చి 14వ తేది చివరి గడువు అని , అ లోగా రైతులు తమ గ్రూపు అకౌంట్‌లో పైకాన్ని జమ చేయాలన్నారు. జాతీయ ఆహార భద్రతా మిషన్ కింద పెసలు, మినుములు, వేరువెనగ, నువ్వులు, రాగి 50 శాతం సబ్సిడీతో అందజేయడం జరుగుతుందన్నారు. కావలసిన రైతులు సంబందిత రైతుభరోసా కేంద్రాల్లో తెలియజేయాలన్నారు. అదేవిదంగా 40 శాతం సబ్సిడీతో డ్రోన్లు కూడా అందజేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు గత సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తోలిన ట్రాక్టర్ రవాణా చార్జీలు నేటికీ రాలేదని, వాటిని చెల్లించాలని కోరారు.

## వైసీపీ అభ్యర్థులను గెలిపించాలి

**ఇనమడుగు(కోవూరు,)మార్చి10 ప్రభాతవార్త :** తూర్పు రాయలసీమ పట్టభద్రులు , ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంపిక చేసిన పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి సూచనల మేరకు శుక్రవారం ఇనమడుగు గ్రామంలో సీనియర్ వైసీపీ నాయకులు యర్రటపల్లి మీరారెడ్డి, మారంరెడ్డి వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సుడిగాలి ఎన్నికలు ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణరెడ్డి, జగన్నాటి నాగేశ్వరరావు, కైలాసం వసంతకుమార్‌రెడ్డి, యర్రటపల్లి రాజిరెడ్డి, యర్రటపల్లి వేద ప్రకాష్, వెంకయ్య, తదితరులు ఉన్నారు.

## గొల్లపల్లిని అభినందించిన జిల్లా పశుగణాభివృద్ధి సంఘం కార్యవర్గం



**కోవూరు, మార్చి10 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన గొల్లపల్లి విజయ్‌కుమార్‌ను శుక్రవారం నెల్లూరు జిల్లా పశుగణాభివృద్ధి సంఘం తరపున వారి నివాసంవలో కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ సోమయ్య, వెటనరీ అసిస్టెంట్ డాక్టర్ వసంతరాయలు ఆద్వర్యంలో భారీ పూలమాల శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా కేక్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు ఉన్నారు.

## ఆర్‌ఎస్‌ఆర్‌కు న్యాక్‌చే ఏ గ్రేడ్ గుర్తింపు




**బిట్రగుంట, మార్చి 10 ప్రభాతవార్త:** బోగోలు మండలం కడనూతలలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలకు నేషనల్ అసిస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్(న్యాక్)చే ఏ గ్రేడ్‌లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎన్.రెడ్డి తెలిపారు. కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రిన్సిపాల్‌తో పాటు కళాశాల డైరెక్టర్ కె.రాజారెడ్డి మాట్లాడుతూ ఈ విజయం ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు ఒక మైలు రాయిలాంటిదని తెలిపారు. విద్యార్థులకు చక్కని విద్యతో పాటు అంతర్జాతీయ ప్రమాణాల సౌకర్యాలు కల్పించడంతో జాతీయ స్థాయిలో మొదటి సైకిల్ నందు నాలుగు పాయింట్లకు గాను 3.17 సాధించినందున ఏ గ్రేడ్ సర్టిఫికేట్ ఇచ్చారన్నారు. కాలేజి స్థాపించిన నాటి నుండి గోల్డ్‌మెడల్స్‌ను యూనివర్శిటీ స్థాయిలో సాధించడంతో పాటు మంచి ఉద్యోగ అవకాశాల్ని విద్యార్థిని, విద్యార్థులు పొందడంతో ఈ కమిటీ ఏ గ్రేడ్‌కు ఎంపిక చేసిందన్నారు. కాగా కళాశాల ఏ గ్రేడ్ సాధించడానికి సహాయ సహకారాలు అందించిన అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి కళాశాల చైర్మన్, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మేనేజ్‌మెంట్ కార్యదర్శి రామిరెడ్డి ఆదిలక్ష్మిలు అభినందించి ప్రశంసించారని వారు తెలిపారు. ఈ సమావేశంలో కళాశాల పరిపాలనాధికారి ఆర్.వి.రమణారెడ్డి, న్యాక్ కోఆర్డినేటర్ వి.సునీల్‌రెడ్డి, న్యాక్ కోకన్వీనర్ జగదీష్, వివిధ విభాగాలధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఎంఎల్‌సీ ఎన్నికలలో వైసిపి అభ్యర్థులను గెలిపించండి

**రాపూరు, మార్చి10ప్రభాతవార్త:** ఈ నెల 13వ తేది జరగనున్న తూర్పు రాయలసీమ పట్టభద్రులు, తూర్పు రాయలసీమ ఉపాధ్యాయుల ఎంఎల్‌సీ ఎన్నికలలో రాష్ట ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బలపరిచిన వైసిపి అభ్యర్దులైన పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి, పర్వతరెడ్డిచంద్ర శేఖర్ రెడ్డిలను అఖండ మెజారిటీ గెలిపించాలని రాపూరు మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు చెన్ను బాలకృష్ణా రెడ్డికోరారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ నెల 13వ తేది సోమవారంర జరగన్ను ఎంఎల్‌సీ ఎన్నికలలో వైసిపిపార్టీ అభ్యర్దులైన పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయుల నియోజకవర్గానికిసంబంధించి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలకు మొదటీ ప్రాధాన్యతా ఓటును వేసి వారిని గెలిపించాలని కోరారు.

## అల్లూరు సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు

**అల్లూరు, మార్చి 10 ప్రభాతవార్త:** అల్లూరు సబ్‌స్టేషన్‌లో శనివారం మరమ్మతులు నిర్వహిస్తున్నారని విద్యుత్ శాఖ ఎఇ మస్తాన్ షరీఫ్ తెలిపారు. అల్లూరు మండలంలోని 132 కెవి సబ్‌స్టేషన్ నందు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని మండలంలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని తెలిపారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్దులను మొదటీ ప్రాధన్యతతో గెలిపించండి

**రాపూరు, మార్చి10ప్రభాతవార్త :** తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఆభ్యర్ది కంచర్ల శ్రీకాంత్‌ని గెలిపించాలనివెంకటగిరి మాజీ ఏమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కోరారు. శుక్రవారం ఆయన రాపూరు పట్టణ పార్టీ టిడిపి ఆద్యక్షుడు షేక్‌ముక్తియార్ ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన ఎంఎల్‌సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అనేక పధకాలను ప్రవేశ పెట్టగా ప్రస్తుత ముఖ్యమంత్రి ఆ పధకాలకుమంగళం పాడారని తెలిపారు. రాష్టం అభివృద్ది చెందాలంటే మరలా తెలుగుదేశం పార్టీ ఆధికారంలోకి రావాలన్నారు. అనంతరం ఆయన పట్టభద్రులకు ఎన్నికలకు సంబందించిన నమూనా బ్యాలెట్ పత్రాన్ని ఆందజేసి టిడిపి అభ్యర్ది కంచర్ల శ్రీకాంత్‌కి మొదటీ ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈయన వెంట మండల పార్టీ ఆద్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, తిరుపతి పార్లమెంటు పార్టీ నాయకుడు నువ్వుల శివరామకృష్ణ, పార్టీ నాయకులు బొమ్మిరెడ్డి రవీంద్రా రెడ్డి, ఖాజామోహిద్దీన్, పచ్చిగళ్ల రత్నం, వసంతం, శ్రీపురం రాజా, అహమద్, బత్తల సాయికుమార్, సంకల పాపయ్య, డాక్టర్ గజరా వేణుగోపాల్ పుల్లయ్య, తదితరులున్నారు.

## సెమీపైనల్స్‌లో విన్నింగ్‌మాదే .బొల్లినేని

**జలదంకి, మార్చి10, ప్రభాతవార్త:** రేపు జరగబేయే ఎం.ఎల్.సి ఎన్నికలు సెమీఫైనల్స్ లాంటివి నాలుగేళ్ళ వై.సి.పి అరాచకపు పాలనలో రాష్ట్ర ప్రజలు విసిగివేసారి వున్నారు. ఈదశలో వచ్చిన ఎన్నికలలో అదికారపార్టీకి బుద్దిచెప్పేందుకు అందరు కృతనిశ్చయంతో తెలుగుదేశం బలపరచిన అభ్యర్దులను గెలిపించాలని ఉవ్విళూరుతున్నారు. కావున విజయం తెలుగుదేశానిదేనని ఉదయగిరి మాజీ శాసనసభ్యుడు బొల్లినేని రామారావు పేర్కొన్నారు. శుక్రవానం ఆయన మండలకేంద్రమైన జలదంకిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్ల ఇళ్ళకువెళ్ళి అభ్యర్దులను గెలిపించాలని కోరారు. పట్టభద్రుల, టీచర్స్ అభ్యర్దులుగా బరిలోవున్న కంచర్ల శ్రీకాంత్‌ఎల్.సి రమాణారెడ్డిలకు ఓట్లువేయాలని విజ్ఞప్తిచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఒక్క అవకాశమని అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి తీరా గద్దెనెక్కిన అనంతరం ప్రజాకంటకపాలన సాగిస్తున్నారని విమర్శించారు. మద్యపాన నిషేదమని హామీఇచ్చి కల్తీమద్యం అమ్మకాలుచేస్తూ మద్యం ప్రియుల ఆరోగ్యాలను నాశనం చేశారన్నారు. ధరలు విపరీతంగ పెరిగిపోయి సామాన్యుని బ్రతుకును కష్టతరంగ మార్చారని దుయ్యబట్టారు. అందుకే ఈదుష్టపాలనకు చరమగీతం పాడేవిధంగ టి.డి.పి కార్యకర్తలు, నాయకులు కంకణం కట్టుకొని గ్రామ, గ్రామాన తిరిగి ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని అన్నిమండలాలలో బారీమెజారిటీఖాయమన్న ధీమావ్యక్తంచేశారు. సెమీస్ విజయంతో 2024లో జరిగి ఫైనల్స్‌లోకి వెళతామని అపుడుకూడావిజయదుందుభి మ్రోగించి అపారఅనుభవమున్న చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిపీఠం అదిరోహిస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో ఆయనవెంట మండలపార్టీ అధ్యక్షులు పులిగుంట మధురెడ్డి, మాజీఅధ్యక్షుడు పూనూరు భాస్కర్‌రెడ్డి, సీనియర్‌నేత వంటేరు జయచంద్రారెడ్డి, నేతలు మాదిరెడ్డి సుబ్బారెడ్డి, కంచర్ల వినోద్‌మందపల్లి మాల్యాద్రి, మదన్, వెంకటేశ్వరరెడ్డి, తిరుమలరెడ్డి, పచ్చా పెంచలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం



**కందుకూరు, మార్చి10, ప్రభాతవార్త:** శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి కార్యాలయంలో వైసిపి నేతలు సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలునిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని గుర్తు చేశారు. ఆ రోజుల్లో మహిళలకు చదువుకునే అవకాశాలు లేవన్నారు. అటువంటి రోజుల్లో ఒక బిసి మహిళ చదువుకుని భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా గుర్తింపు పొందడం విశేషమన్నారు. ఈ కార్య క్రమంలో వైసిపి నేతలు ఎస్‌కె రఫీ, గణేశం గంగిరెడ్డి, యువనాయకులు రహీం, వల్లూరు కోటేశ్వరరావు, తోకల కొండయ్య, జాజుల కోటేశ్వరరావు, ముప్పవరపు కిషోర్, బ్రహ్మానందం, మాల్యాద్రి, పలువురు వైసిపి నాయకులు హాజరైయ్యారు.

## ఎన్నికల కోడ్‌లో డివార్మింగ్ సమావేశం



**బుచ్చి మార్చి 10 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం డివార్మింగ్‌పై వైద్యసిబ్బందికి, ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంపై రాజకీయ విశ్లేషకులు పలు అనుమానలు వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్ సమయంలో ప్రధానోపాధా య్యయుల్ని, వైద్యసిబ్బందిని అందరిని పిలిచి సమావేశం ఏర్పాటు చేయడం ఏమిటని పలువురు బాహాటంగా ప్రశ్నిస్తున్నారు. ఈనెల 14 నుండి డివార్మింగ్ కార్యక్రమం జరగాల్సి వుందని ఇది నేషన్‌వైడ్ ప్రోగ్రామ్ అని డాక్టర్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాను సారమే ఈకార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. ఏదిఏమైనప్పటికి మరో రెండు రోజులలో ఎంఎల్‌సి ఎన్నికల ఉండగా శుక్రవారం ఈ సమావేశం ఏర్పాటు చేయడంలో ఆంతర్యమేమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## బిసిల ద్రోహి సోమిరెడ్డి




**వెంకటాచలం, మార్చి10ప్రభాతవార్త:** ఆధికారం వున్నప్పుడు బిసిలను రాజకీయంగా వాడుకోని తీరని అన్యాయం చేశారని వెంకటాచలం మండలంలోనిచెముడుగుంటకు చెందిన కప్పిర సూర్యా యాదవ్, యద్దల మస్తానయ్య, గుర్రం పుట్టయ్య, అశోక్ , ప్రసాద్‌లు తీవ్రాస్థాయిలోధ్వజమెత్తారు. వెంకటాచలంలోని వైసిపి కార్యలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. సోమిరెడ్డికిఆధికారంలో వున్నప్పుడు ధనవంతులు, ఆధికారం లెనప్పుడు బిసిలు గుర్తుకు రావడం సర్వసాధారణమని అన్నారు. మా ఆమ్మచెముడుగుంట సర్పంచ్‌గా వున్న సమయంలో చెక్‌పవర్ రద్దు చేయించి ఇబ్బంది పెట్టింది సోమి రెడ్డి కాదా అని సూరి ప్రశ్నించారు. సోమిరెడ్డి దుర్మార్గాలు తట్టుకోలేక రెండెళ్లకు మించి పార్టీలో వుండలేక పోయామన్నారు. నన్ను ఆర్థికంగా, మానసికంగా తీవ్రఇబ్బందులు పెట్టిన చరిత్ర కాదా అన్నారు. వైఎస్సఆర్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తూ రాజకీయంగాప్రోత్సహిస్తున్న నాయకుడు మంత్రి కాకాణీ గోవర్ధన్ రెడ్డి అని పేర్కొన్నారు. రాజకీయంగా బలపడుతున్న యాదవ సామాజికవర్గంలో చిచ్చులు పెట్టాలన్న ఉద్ధేశంతో మాజీ మంత్రి సోమిరెడ్డి కుట్రలు చేస్తున్నారని, ఆయన ఉచ్చులో ఎవరూ పడరాదన్నారు. అధికారంలో వున్నప్పుడు సోమిరెడ్డి ఏ గ్రామానికి వెల్లిన ఆ గ్రామంలో చిచ్చు పెట్టి ఒక వర్గంపై కేసులు నమోదు చేయించి, జైలుకుపంపిన చరిత్ర నీది కాదా అన్నారు. గుడ్లూరు వారి పాళెంకు చెందిన సురేంద్రపై ఆక్రమ కేసులు పెట్టి రౌడిషీట్ ఓపెన్ చేయించలేదా, వెంకటాచలం జడ్‌పిటీసిగా వున్న వెంకట శేషయ్యపై అరు కేసులు నమోదు చేయించలేదా అని వారు సోమిరెడ్డిని సూటిగా ప్రశ్నించారు. గోవర్తన్ రెడ్డి క్రమశిక్షణతో రాజకీయాలు చేస్తారో ఆయన వద్ద పనిచేసే కార్యకర్తలు కూడా ఆదే విదంగా తీర్చి దిద్దుతారన్నారు. ఈ సమావేశంలో మండలంలోని బిసి నాయకులు తదితరులున్నారు.

## పడుగుపాడులో వైసీపీ ఎన్నికల ప్రచారం

**కోవూరు, మార్చి10 ప్రభాతవార్త :** తూర్పు రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో పోటీ చేస్తున్న పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలను గెలిపించాలని కోరుతూ పడుగుపాడు ప్రాంతంలో ఎమ్మెల్యే సూచనల మేరకు డీఎల్‌డీఏ డైరెక్టర్ కాటంరెడ్డి దినేష్‌రెడ్డి, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల సచివాలయాల కన్వీనర్ ప్రసాద్, గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ సభ్యులు బాబురావు, గోపి, ఖాజావలి, బాలయ్య, తదితరులు ఉన్నారు.

**పత్రికా ప్రకటన**

తేదీ : 03-03-2023 న కావలి విట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎదురుగా జిరాక్స్ తీసుకుంటుండగా ఈ క్రింది విక్రయ పత్రములు పోయినవి, దొరికినవారు క్రింది వారికి తెలియజేయగలరు.

1. Regd Sale Deed Dt.30.03.2013 Doc. No.1609/2013 S.R.O. Kavali
2. Regd. Sale Deed Dt. 15.09.2010 Doc. No.5787/2010 S.R.O. Kavali

**కె.కృపానందం, Cell : 7382141310**

## మత్స్య సంఘ సభ్యుల ఎంపిక



**వింజమూరు, మార్చి10ప్రభాతవార్త:** వింజమూరు మండలంలో మత్స్యకార సంఘ సభ్యులుగా 43మందిని మత్స్యశాఖ కమీషన్ ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని తమిదపాడు చెరువు వద్ద ఎంపిక చేశారు. మత్స్యకార సంఘంలో చేరాల్సిన సభ్యులకు 4అంశాలతో కూడిన పరిక్ష నిర్వహించారు. ఈతకొట్టడం, వలలు అల్లడం, చేపలు పట్టడం, వలలు లాగడం లాంటి పరిక్షలను నిర్వహించారు. ఈసందర్భంగా మత్స్యశాఖ అధికారులు పి.ప్రసాద్, నెల్లూరు ఎఇ ఉషాకిరణ్, ఒంగోలు ఎ.ఓ పొట్టెయ్య, బుచ్చి ఎఇ దినేష్, వింజమూరు ఎఇ రంజిత్‌లు , దామరమడుగు ఎఇ ఆర్.మల్లిఖార్జునలు ఈ మత్స్యకార కమిటీని ఎంపిక చేశారు. ఎంపికైన సభ్యులకు ప్రభుత్వం ద్వారా అందే అన్ని పథకాలు అందుతాయన్నారు. మత్స్యకారులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్ , కాటేపల్లి ఎంపిటిసి సభ్యులు పల్లా పురుషోత్తం, నాయకులు బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, మద్దూరు బాలకృష్ణారెడ్డి, కొండపల్లి రమేష్, యాకసిరి భవాని, మద్దూరు చిన్నికృష్ణారెడ్డి, చీమల హజరత్‌రెడ్డి, మందాది గోవిందరెడ్డి, బండి కృష్ణారెడ్డి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## శ్యాంప్రసాద్‌రెడ్డి గెలుపుకు అంకినపల్లి ప్రచారం

**వింజమూరు, మార్చి10ప్రభాతవార్త:** వైసిపి బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డిని పట్టభద్రులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎఫ్‌సిఐ మాజీ డైరెక్టర్ , వింజమూరు మండల వైసిపి సీనియర్ నాయకులు అంకినపల్లి ఓబులురెడ్డి శుక్రవారం మండలంలో గుండెమడకల, నల్లగొండ్ల, శంఖవరం పంచాయతీల్లో సర్పంచ్‌లతో కలసి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా అంకినపల్లి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగనో మ్హన్‌రెడ్డి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి ని ఆశీర్వదించి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రజల దీవెనల కోసం పంపారన్నారు. జగనన్నపై అభిమానంతో శ్యామ్ అన్నను గెలిపించుకొని పెద్దల సభకు పంపాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డి సేవాతత్పరుడని, వైసిపి కార్యకర్తగా, నాయకుడిగా సుపరిచితుడన్నారు . పట్టభద్రులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో నల్లగొండ్ల, గుండెమడకల, శంఖవరం సర్పంచ్‌లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా వైసిపి నేతల ముమ్మర ప్రచారం

**వింజమూరు, మార్చి10ప్రభాతవార్త:** వైసిపి బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలనే లక్ష్యంతో వింజమూరు వైఎస్‌ఆర్‌సిపి నేతలు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఎంపిపి ఇనగనూరు మోహన్‌రెడ్డి, కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, నియోజకవర్గ సోషల్‌మీడియా కన్వీనర్లు, పంచాయతీ పరిధిలోని నడిమూరు, యర్రబల్లిపాళెం, పాతూరు ప్రాంతాల్లో పర్యటించి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని పట్టభద్రులను అభ్యర్థించారు. రాష్ట్ర అభివృద్ధిలో వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పడుతున్న శ్రమను గమనించి రాష్ట్ర అభివృద్ధి కోసం పట్టభద్రులు శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, విజయకృష్ణారెడ్డి, మద్దూరి బాలకృష్ణారెడ్డి, కొండపల్లి రమేష్, సోషల్‌మీడియ కన్వీనర్ పి.శివారెడ్డి, దాదిబత్తిన గురవారెడ్డి, లెక్కల సుధాకర్, పైడాల కృష్ణారెడ్డి, బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కి అంతరాయం



**కలువాయి మార్చి 10 ప్రభాతవార్త:** కలువాయి మండలంలో శనివారం ఉదయం 8 గంటల నుండి మద్యహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని మండల విద్యుత్‌శాఖ అధికారిణి విజయలక్ష్మి పేర్కున్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతు మండల పరిధిలోని విద్యుత్ సరఫరా నిలిపివేసిన ప్రాంతంలో చెట్లుకొట్టడం, స్తంభాల మరమ్మత్తులు చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఇందుకు వినియోగదారులు సహకరించాలని ఆమె కోరారు.

## 14న మండలంలో నులిపురుగుల దినోత్సవం



**ఉలవపాడు, మార్చి10, ప్రభాతవార్త** ఉలవపాడు మండలంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 14న నులిపురుగుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో ఎల్.చెంచమ్మ తెలిపారు. శుక్రవారం ఉలవపాడులో జరిగిన సమావేశంలో నులిపురుగుల మందులను సిబ్బందికి అందజేశారు. ఉపాధ్యాయులు అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, ఏఎన్‌ఎంలు, మెడికల్ అధికారులుఈ సమావేశంలో పాల్గొన్నారు. 14న మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మందులను పంపిణీ చేస్తామని ఎంపిడివో వెల్లడించారు. 0నుండి 19సంవత్సరాల వయస్సు కలిగిన వారందరికీ ఈ మందును అందిస్తామని ఎంపిడివో చెప్పారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రీమతి రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, సిబ ్బంది పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

**సైదాపురం, మార్చి10, ప్రభాతవార్త:** తూరు రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించాలని వెంకటగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు బొలిగల మస్తానయ్యయాదవ్ కోరారు. మండలంలోని కృష్ణారెడ్డిపల్లెగ్రామంలో ఉన్న శ్రీ మహావిష్ణువు, మహాలక్ష్మీదేవి ఆలయాలను దర్శించుకుని ఆయన పలు గ్రామాల్లో ఎన్నికలప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అభ్యర్థిని గెలిపించాలని, మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట ఎస్‌ఐఆర్‌సి మాజీ చైర్మన్ చిన్న మస్తాన్, పార్ట్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించండి

**సైదాపురం, మార్చి10, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నపేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని ఎంపిపి పొలుగోటి పెంచలమ్మ కోరారు. మండలపరిధిలోని కలిచేడుగ్రామంలో సర్పంచ్ ఎన్.సురేష్‌బాబు, సచివాలయ కన్వీనర్ గుమ్మడి వీరాస్వామి, కొప్పుల తిరుపతమ్మ ఆధ్వర్యంలోఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యలను పరిష్కరించేందుకు పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి కృషిచేస్తారన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఆయనకు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# కొండబిట్రగుంట హుండీ ఆదాయం రూ.17.93 లక్షలు



**బిట్రగుంట, మార్చి 10 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 2 నుండి 8వ తేది వరకు వచ్చిన హుండీ ఆదాయం 17 లక్షల 93 వేల 811రూపాయలు అని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణలు తెలిపారు. హుండీ లెక్కింపులో దేవాదాయ శాఖ అధికారులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

**కోవూరు, మార్చి10 ప్రభాతవార్త :** కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఈ నెల 13న జరగనున్న ఉపాధ్యాయ , పట్టబద్రుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని తహసీల్దార్ ఎం. పద్మజ, ఎంపీడీవో శ్రీహరిలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పోలింగ్ కేంద్రాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం ఈ ప్రాంగణంలో 5 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో 4 పోలింగ్ బూత్‌లు పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి ఒక పోలింగ్ బూత్ ఉపాధ్యాయ ఎన్నికకు సంబంధించి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టభద్రులకు సంబంధించి 3,111 ఓట్లు, ఉపాధ్యాయులకు సంబంధించి 232 ఓట్లకు సంబంధించి ఓటరు స్లిప్పులు కూడా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, ఆర్ఐ రమణయ్య, సర్వేయర్ శ్రీనివాసులురెడ్డిలు ఉన్నారు.

# వైభవంగా ధ్వజ అవరోహణ



**కోవూరు, మార్చి10 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కనకదుర్గాదేవి దేవస్థానంలో పరివార దేవతల జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ప్రాత: కాలమునే పూర్ణాహుతి, ధ్వజ అవరోహణ కార్యక్రమాలను సాంప్రదాయబద్దంగా భకి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పి.మస్తాన్-రాజేశ్వరి దంపతులు వ్యవహరించారు.

# ప్రతిగింజను కొనుగోలుచేసి రైతులకు న్యాయంచేస్తాం: జె.సి



**జలదంకి, మార్చి10, ప్రభాతవార్త:** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలుచేసి ఆదుకుంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మానాద్ తెలిపారు. శుక్రవారంజలదంకి మండలంలోని బ్రాహ్మణక్రాక, కమ్మవారి పాలెంలలో ఆయన పర్యటించారు. ఈసందర్బంగ బ్రాహ్మణక్రాక సచివాలయాని తనిఖీచేశారు. రికార్డులను పరిశీలించారు. సిబ్బంది పనితీరును ఆరాతీశారు. అందిస్తున్న సేవలగూర్చి అడిగితెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పదకాలగూర్చిన వివరించలేదని ప్రశ్నించారు. మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. అక్కడకు విచ్చేసిన రైతులు తాముపడుతున్న ఇబ్బందులగూర్చి జె.సికి వివరించారు. కోతలు కోసిధాన్యాన్ని కల్లాల్లో ఆరబోసివున్నాయు చినుకుమబ్బుగ వుంది గోతాలు తగినన్ని అందుబాటులో వుంచి ఆదుకోవాలని కోరారు. ప్రకృతి కన్నెర్రచేస్తే తీవ్రంగా నష్టపోతామని ఆవేదన వ్యక్తంచేశారు. అందుకు స్పందించిన ఆయన కర్షకులకు బరోసాయిచ్చారు. ఈసారి మిల్లర్లకు మీకు ఎలాంటి సంబందం వుండదు కొనుగోలు విషయంలో అపోహలొద్దు నిశ్చంతగ వుండండి అన్నారు. అనంతరం ఆర్.బి.కెలలో అగ్రికల్చర్ అసిస్టెంట్లతో మాట్లాడారు. ఎంతపాడి వేసివుంది. ఎన్ని గోతాలు అవసరమౌతాయి. ఈక్రాపు ఎంతమంది చేసివున్నారు. రైతులకు అవగాహన కల్పించారా వంటి వివరాలను గూర్చి ఆరాతీశారు. కార్యక్రమంలో ఆయనవెంట ట్రైని కలెక్టర్ విద్యాధరి, తహసిల్దార్ పద్మావతి, రెవెన్యూసిబ్బంది పాల్గొన్నారు.

# పట్టుదలతో ఉత్తమ ఫలితాలు సాధించాలి



**వింజమూరు, మార్చి10ప్రభాతవార్త:** ప్రభుత్వ బిసి వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్థులు రానున్న 10వ తరగతి పబిల్క్ పరిక్షల్లో పట్టుదలే లక్ష్యంగా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎబిసిడబ్ల్యుఓ సుధాకర్ పేర్కొన్నారు. శుక్రవారం వింజమూరులోని బిసి వసతిగృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిక్షల సమయం తక్కువగా ఉన్నందున విద్యార్థులు ఉపాధ్యాయుల వద్ద మెళుకు వలను తెలుసుకొని పాటిస్తూ తగిన విధంగా పరిక్షలకు సన్నద్ధం కావాలన్నారు. ఇంటర్ విద్యార్థులు ఇప్పటి నుండే కష్టపడి చదివి మంచి ఫలి తాలను సాధించాలన్నారు. బిసి వసతిగృహాల్లో మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. సంక్షేమాధికారులు రియాజ్, వెంగళరావ్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు

# వేల కోట్ల దోపిడీపై చర్యలేవి

**నెల్లూరు మార్చి 9, ప్రభాతవార్త-వైద్యం** డిల్లీలో లిక్కర్ రూ.100కోట్లు స్కాం అంటూ కేసులు నమోదు, అరెస్టులు చేస్తున్నారని, అయితే ఆంధ్రప్రదేశ్‌లో జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి వేలాది కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దోపిడీ చేస్తున్నారని దీనిపై కేంద్రం చర్యలు చేపట్టాలని తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు ధర్మవరం.సుబ్బారావు డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని 46,47 డివిజన్ల పరిధిలో చిన్నబజారు, గర్భవీధుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం టీడీపీ బలపరచిన అభ్యర్థి కంచర్ల.శ్రీకాంత్‌ని గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ళ జగన్ అసమర్ధ పాలనతో రాష్ట్రం పదేళ్ళు అభివృద్ధిలో తిరోగమనంలోకి వెళ్ళిందన్నారు. జగన్‌కి ఒక్క ఛాన్స్ ఇచ్చిన పాపానికి రాష్ట్రం విధ్వంసానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందన్నారు. ఇలాంటి పార్టీ నేతలను గెలిపిస్తే రాష్ట్ర ప్రజలు అంధకారంలో కూరుకుపోతారన్నారు. లిక్కర్ డాన్‌గా పేరొంది, నకిలీ మద్యం కేసులో నిందితుడుగా నలుగురి ప్రాణాలు తీసిన వైసీపీ అభ్యర్ధి పేర్నాటి.శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి ఓటు వేసి మీ భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని ఆయన కోరారు. ఈ ప్రచారంలో నాయకులు డాక్టర్ గణేష్‌కుమార్, వెంకటేశ్వర్లు, సుధా, మునిశేఖర్ , సిద్ధకళాచారి, మన్నార్‌స్వామి, నానిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వసంతోత్సవం



**కోవూరు, మార్చి10 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కనకదుర్గాదేవి దేవస్థానంలో పరివార దేవతల జన్మదినోత్సవఉతనసవాల ముగింపు సందర్భంగా శుక్రవారం ఆలయంలో దుర్గామల్లేశ్వర స్వామి వసంతోత్సవ వేడుకలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పి. సురేంద్రరెడ్డి-రమావతి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు.

# వైభవంగా శ్రీవేణుగోపాలస్వామి వారి అశ్వవాహనోత్సవం



**బుచ్చి మార్చి 10 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో శ్రీరుక్మిణి సత్యభామా సమేత వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా అశ్వవాహనసేవ వైభవంగా జరిగింది. శ్రీ వేణు గోపాలస్వామి వారు అశ్వవాహనంపైన భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా బానుబడి కృష్ణకిషోర్, బానుబడి రాజ్‌కిషోర్, బానుబడి అనిల్‌కిషోర్ వ్యవహరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు మేళ్ళ చెరువు ఆంజనేయ శర్మ నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ దర్మకర్త పెనాక ప్రభాకర్‌రెడ్డి పర్యవేక్షించారు.






# ఎన్నికల ఏర్పాట్లు పూర్తి



**కందుకూరు, మార్చి10, ప్రభాతవార్త** కందుకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో శాసన మండలి ఎన్నికల కోసం అన్ని పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసినట్లు సబ్‌కలెక్టర్ శోబిక తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆమె కార్యాలయంలో డిఎస్పీ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలోజరిగిన విలేకర్ల సమావేశంలో ఎన్నికల ఏర్పాట్ల గురించి వివరించారు. రెవెన్యూ డివిజన్ పరిధిలో 7మండలాలుఉన్నాయని వీటి పరిధిలో 24పోలింగ్ కేంద్రాలను ఓటు వినియోగించుకునేందుకు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు .వరికుంటపాడు ,కొండాపురం, వలేటివారిపాలెం, లింగసముద్రం ,గుడ్లూరు, ఉలవపాడు మండల కేంద్రాల్లో పోలింగ్‌కంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. కందుకూరు పట్టణంలో రూరల్ మండలంతోపాటు మున్సిపాలిటీకి చెందిన ప్రాంతాన్ని స్థానిక ఓవి రోడ్డులోని జడ్పి బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో పోలింగ్ స్టేషన్లను ఓటర్ల కోసం సిద్ధంగా ఉన్నాయన్నారు. 7మండలాల్లో 24పోలింగ్ కేంద్రాల పరిధిలో 14,947 మంది ఓటర్లు ఉన్నట్లు సబ్‌కలెక్టర్ శోబిక ప్రకటించారు. పోలింగ్ రోజు ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించిందని ఆమె తెలియజేశారు. ఈ సమావేశంలో డిఎస్పీ కండే శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ స్పెషల్ పార్టీని ఏర్పాటు చేశామన్నారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకోవచ్చునని తెలియజేశారు. ఈ సమావేశంలో కందుకూరు తహశీల్దార్ సీతారామయ్య, ఎన్నికల పరిశీలకులు పాల్గొన్నారు.






# వ్యక్తిగత భద్రత ఎంతో అవసరం



**ముత్తుకూరు, మార్చి10, ప్రభాతవార్త** ఆదాని కృష్ణపట్నం పోర్టు ఉద్యోగులు, కార్మికులు వ్యక్తిగత భద్రత పాటించాలని పోర్టు సిఈఓ జిజె.రావు పేర్కొన్నారు. శుక్రవారం పోర్టులో భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భద్రతతో మెలగాలని సూచించారు. పోర్టు ప్రాంతంలో భద్రతతోపాటు పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాదాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఏడాదిభద్రతా చర్యలు పాటించిన మైరిన్ డిపార్ట్‌మెంట్‌కు ఆయన షీల్డ్ బహూకరించారు. 10రోజుల పాటు సిబ్బంది, కార్మికులు ఈవారోత్సవాల్లో పాల్గొన్నారిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభ చూపిన వారికి ప్రోతాహకాలను ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో భద్రతా అధికారి రామకృష్ణ, జి.వేణుగోపాల్, మోహిత్ షకావత్, శ్రీకాంత్, పాడియా, వివిధ విభాగాల అధిపతులు, ఉద్యోగులు పాల్గొన్నారు

# పోలీస్ పేరుతో దొంగతనాలకు పాల్పడుతున్న ముద్దాయి అరెస్ట్



**కావలి, మార్చి 10 ప్రభాతవార్త** సెబ్ సిఐ, ఐడి పార్టీ పోలీస్ కానిస్టేబుల్ అంటూ డ్రస్ వేసుకొని ప్రజల్ని మోసం చేస్తూ ఇళ్ళలో దొంగతనాలు, మోటార్‌సైకిళ్ళ చోరీలు చాకచక్యంగా చేస్తున్న దుండగుడు బండి రామకృష్ణను అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ ఇచ్చినట్లు కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. కావలి డిఎస్పీ కార్యాలయంలో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిఎస్పీ వివరాలు వెల్లడించారు. కృష్ణా జిల్లా వాత్సవాయి మండలం కాకరవాయి గ్రామానికి చెందిన బండి రామకృష్ణను అరెస్ట్ చేయగా పలు నేరాలు బయటపడ్డాయన్నారు. ఇతని వద్ద నుంచి హీరో ఎడ్జ్ బైక్, టివిఎస్‌ఎల్ మోటార్ సైకిల్, ఖాకి రంగు ఫ్యాంట్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముద్దాయి చెడు వ్యసనాలకు బానిసవడంతో కుటుంబ సభ్యులు వదిలేశారన్నారు. సెబ్ సిఐ, ఐడి పార్టీ పోలీస్ కానిస్టేబుల్ ఇలా ఎన్నో పేర్లు చెప్పుకుంటూ బండి రామకృష్ణ పలు దొంగతనాలు చేశాడన్నారు. ప్రజల్ని నమ్మించి అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని వారి ఇళ్లలో వుంటూ తన అవసరాల్ని తీర్చుకునే వాడన్నారు. ఈ నెల 3వ తేది అల్లూరుకు చెందిన కావలి అశోక్‌కుమార్ కుటుంబంతో శ్రీకాళహస్తి దైవదర్శనానికి వెళ్లిన సమయంలో అక్కడ ఈ ముద్దాయి ఐడి పార్టీ కానిస్టేబుల్ రామకృష్ణ అని చెప్పి దర్శనం విషయంలో సహాయం చేశాడన్నారు. తాను డ్యూటీ నిమిత్తం అల్లూరుకు వచ్చినప్పుడు కలుస్తానని చెప్పాడన్నారు. ఈ నెల 6వ తేది అల్లూరుకు చెందిన కావలి అశోక్‌కు ఫోన్ చేసి ఒక ముద్దాయిని పట్టుకోవడానికి వస్తున్నానని మూడు రోజులు మీ ఇంట్లో షెల్టర్ ఇవ్వాలని ముద్దాయి అడిగాడన్నారు. పోలీసే కదాఅని వారి ఇంట్లో ఆశ్రయం ఇచ్చారన్నారు. అదే రోజు రాత్రి తనకు గంజాయి సమాచారం వుందని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లాడన్నారు. దగదర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌరుగుంటలో టివిఎస్‌ఎక్స్‌ఎల్ మోటార్‌సైకిల్‌ని దొంగతనం చేశాడన్నారు. తిరిగి వారి ఇంటికి వచ్చి ఈ నెల 8వ తేది గంజాయి సమాచారం వుందని ముద్దాయిని పట్టుకునేందుకు వెళ్తున్నానని చెప్పి వారి వద్ద వున్న హీరో ఎడ్జ్ బైక్‌ను పట్టుకెళ్లాడన్నారు. ముద్దాయి తిరిగి ఇంటికి రాకపోవడంతో బాధితుడు అల్లూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడన్నారు. జిల్లా ఎస్పీ విజయరావు ఆదేశాల మేరకు కావలి డిఎస్పీ వెంకట రమణ పర్యవేక్షణలో కావలి రూరల్ సిఐ యం.రాజేష్, అల్లూరు ఎస్ఐలు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ముద్దాయిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు.

**పలు నేరాల కేసుల్లో బండి రామకృష్ణ...** పోలీస్ పేరుతో నమ్మిస్తూ బండి రామకృష్ణ ఎన్టీఆర్ జిల్లా కొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీ కేసు నమోదైందని డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. అలాగే విజయవాడ టు టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పర్సు దొంగతనం కేసు నమోదైందన్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని గంపలగూడెం, ఏలూరు జిల్లా ముసునూరు, నెల్లూరు జిల్లా దగదర్తి పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయన్నారు.

**ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు...** ఈ నెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్లు పోలింగ్ బూత్‌లలోకి సెల్‌ఫోన్లు, సిగిరెట్లు, మంచినీటి బాటిల్స్ తదితర వాటిని తీసుకురాకూడదని డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. పోలింగ్ బూత్‌కు 200 కిలోమీటర్ల దూరంలో వుండాలన్నారు. 144 సెక్షన్ అమలులో వుందన్నారు. ఎన్నికల నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు గైకొనడం జరుగుతుందని డిఎస్పీ వెంకట రమణ తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగేలా పోలీస్ అన్ని చర్యలు చేపడుతుందన్నారు. ఈ సమావేశంలో కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ యం.రాజేష్, అల్లూరు ఎస్ఐ పి.శ్రీనివాసులురెడ్డిలు పాల్గొన్నారు.

# అక్రమార్జనతో అక్రమంగా ఓట్ల కొనుగోలు



**నెల్లూరు మార్చి 10, ప్రభాతవార్త-వైద్యం** సిలికామైన్స్‌లో అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ సంపాదించిన అక్రమార్జనతో అక్రమంగా వైసీపీ అభ్యర్థి ఓట్లను కొనుగోలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. శుక్రవారం నగరంలోని తెలుగు దేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో కోటంరెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. తాము ఎలాగైనా గెలుపొందాలనే ఆలోచనతో చాలా చోట్ల దొంగ ఓట్లను నమోదు చేస్తున్నారని శ్రీనివాసులురెడ్డి ఆరోపించారు. ఇసుక, తోళ్ళ పరిశ్రమ వంటి వాటిల్లో పేర్నాటి.శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి అవినీతి దారుల్లో ఎంతో సంపాదించాడన్నారు. ఒక్క ఓటుకు రూ.5వేలు నుండి రూ.10వేలు ఇస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడంలో వైసీపీ జగన్, ఆ తరువాత ఆపార్టీకి నేతలకు మించిన వారు ఈ దేశంలోనే లేరని మండిపడ్డారు. దోచుకున్న డబ్బుతో గ్రాడ్యుయేట్ ఓట్లను కొనుగోలు చేస్తున్నారన్నారు. రెవెన్యూ, పోలీసు అధికారులు అందరూ వైసీపీ నేతలకు ప్రత్యక్షంగా సహకరించి టీడీపీ సానుభూతిపరుల ఓట్లను తొలగించారన్నారు. వైసీపీ కార్యకర్తల్లా పనిచేస్తున్న అధికారులను వదిలే ప్రసక్తే లేదన్నారు. టీచర్స్ ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నారని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీకి పరాభవం తప్పదని ఆయన పేర్కొన్నారు. పట్టభద్రుల టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల.శ్రీకాంత్‌కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ పిట్టి.సత్యనాగేశ్వరరావు, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి రమణారెడ్డి, మామిడాల.మధు, పమిడి.రవి, కువ్వారపు.బాలాజీ, ఉచ్చి.భువనేశ్వర్‌ప్రసాద్, పుట్టా.అజయ్‌రెడ్డి, మొయినుద్దీన్, మహేందర్‌రెడ్డి, కేపీ.చౌదరి, నన్నేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# జన ఔషధి దివాస్ రాష్ట్ర అవార్డు గ్రహిత కావలి అనుపమ!



**కావలి, మార్చి 10 ప్రభాతవార్త** ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి కేంద్రాలలో మందుల అమ్మకాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కావలి బావుటాను కలవకూరి అనుపమాదేవి ఎగురవేశారు. జన ఔషధి మందుల అమ్మకాలలో ఆంధ్రప్రదేశ్‌లో మహిళల ఆధ్వర్యంలో నడుస్తున్న కేంద్రాలలో కావలి జన ఔషధి కేంద్రం నిర్వాహకురాలు కలవకూరి అనుపమాదేవి మొదటి స్థానంలో నిలిచారు. మంగళగిరిలో నిర్మలా కళాశాల ఫార్మసీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో కావలి జన ఔషధి కేంద్రం నిర్వాహకురాలు కలవకూరి అనుపమాదేవి వ్యాపార దక్షతను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజనీ కొనియాడారు. ఆమెకు ప్రశంసలతో కూడిన అవార్డును మంత్రి రజనీ అందజేశారు. ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ కేంద్రాల నిర్వాహకులు కావలి పట్టణ పాతవూరుకు చెందిన జన ఔషధి కేంద్రం నిర్వాహకురాలు కలవకూరి అనుపమాదేవిని ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి రజనీ తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలవాలని అందుకు నిదర్శనం అనుపమాదేవి ఒకరు అని ఆమె కొనియాడారు. 2022-23 సంవత్సరానికి జన ఔషధి జ్యోతి అవార్డును కావలి కలవకూరి అనుపమాదేవి మంత్రి రజనీ చేతుల మీదుగా అందుకోవడంతో ఈ రంగంలో కావలి బావుటాను ఎగురవేసిన ఘనత ఆమెకే దక్కింది. ఈ అవార్డు అందుకోవడంతో నెల్లూరు జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన ఆమె బంధువులు, స్నేహితులు, ఆమె భర్త సుగుణకుమార్‌రెడ్డి బంధువులు, స్నేహితుల ప్రశంసలు శుక్రవారం అందజేశారు.

# అంతర్ కళాశాల కబడ్డీ పోటీల్లో గీతాంజలి జయకేతనం



కోవూరు, మార్చి10 ప్రభాత వార్త : గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల కబడ్డీ జట్టు అంతర్ కళాశాల కబడ్డీ పోటీల్లో జయకేతనం ఎగురవేసిందని కళాశాల కార్యదర్శి ఎన్. సుదాకర్‌రెడ్డి తెలిపారు. ఈమేరకు శుక్రవారం కళాశాలలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఎన్‌టీయూ 11వ అంతర్ కళాశాలల క్రీడా పోటీల్లో గూడూరు ఆదిశంకరలో జరిగిన పోటీల్లో తమ కళాశాల కబడ్డీ జట్టు విజయకేతనం ఎగురవేసిందన్నారు. తమ కళాశాలలో సాంకేతిక విద్యతో పాటు విద్యార్థి యొక్క సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన క్రీడల్లో కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాదికారి వై. విజయ్‌శంకర్‌రెడ్డి, అడ్మిషన్ డీన్ డీఎన్‌వీఎల్ఎన్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ అశోక్, సహాయ ఫిజికల్ డైరెక్టర్ హరిప్రసాద్, అధ్యాపకులు ఉన్నారు.